## అధ్యాయము 33

# పునరుద్ధరణ: ఆయన సన్నిధిని గూర్చిన దేవుని యొక్క వాగ్దానము

ఇశ్రాయేలీయుల స్వధర్మ పరిత్యాగము తరువాత (అధ్యా. 32) వాగ్దాన భూమిలోకి వెళ్లుటకు ప్రజలు మరలా సిద్ధపరచబడ్డారు. వారి పితరులకు ఆయన వాగ్దానం చేసిన దేశములోకి వెళ్లుటకు ఉన్న ఆయన ఆజ్ఞను దేవుడు పునఃస్థాపించెను, కనానీయులను వారి ముందు నుండి వెళ్లగొట్టెదను అని హామీ ఇచ్చెను. ఆయన వారితో వెళ్లనని ఎందుకనగా ఈ లోబడనొల్లని ప్రజలను త్రోవలో సంహరించెదనేమో అని ఆయన కలిపెను (33:1-3). బదులుగా, ఒక దూత వారి ముందు వెళ్లును. ఆయన ప్రకటన కారణముగా ప్రజలు దుఃఖముతో ఉండిరి; దేవుని అభ్యర్ధన ప్రకారము, వారు వారియొక్క ఆభరణములను తీసివేసిరి (33:4-6).

పాళెము బయట ఏర్పరచబడిన గుడారములో మోషేతో ముఖాముఖిగా మాట్లాడుట ద్వారా ప్రజలతో మాట్లాడుట దేవుడు కొనసాగించెను. మోషే గుడారమును విడిచినప్పుడు, యెహోషువ అక్కడ ఉండిపోయెను (33:7-11).

దేవుని గూర్చిన అతి సమీప జ్ఞానమును మోషే వెదకెను (33:12, 13), మరియు ఆయన సన్నిధి నిజముగా ఇశ్రాయేలుతో వెళ్లునని దేవుడు స్పందించెను (33:14). అప్పుడు మోషే సమస్త ప్రజల నుండి ఇశ్రాయేలును ప్రత్యేకపరచే తన సన్నిధి యొక్క కొంత రుజువును దేవుని నడిగెను (33:15, 16). దేవుడు అతని అభ్యర్ధనను దయచేసెను (33:17).

యెహోవా యొక్క మహిమను అతడు చూచులాగున మోషే అడిగెను, తనను తాను మోషేకు కనుపరచుకొనుటకు దేవుడు అంగీకరించెను (33:18, 19). "ఏ నరుడు [దేవునిని] చూచి బ్రదుకడు" కాబట్టి, మోషే బండ సందులో నిలువవలెను, మరియు ఆయన మహిమ దాటి వెళ్లువరకు దేవుడు అతనిని కప్పును. అప్పుడు మోషే దేవుని యొక్క వెనుక పార్శ్వము చూచుటకు అనుమతించబడును (33:20-23).

### దేవుడు ప్రజలను విడచివెళ్లుట (33:1-6)

**[1]మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - నీవును నీవు ఐగుప్తుదేశమునుండి తోడుకొని వచ్చిన ప్రజలును బయలుదేరి, నేను అబ్రాహాముతోను ఇస్సాకుతోను**

**యాకోబుతోను ప్రమాణముచేసి - నీ సంతానమునకు దీని నిచ్చెదనని చెప్పిన పాలు తేనెలు ప్రవహించు దేశమునకు లేచి పొండి. [2]నేను నీకు ముందుగా దూతను పంపి కనానీయులను అమోరీయులను హిత్తీయులను పెరిజ్జీయులను హివ్వీయులను యెబూసీయులను వెళ్లగొట్టెదను. [3]మీరు లోబడనొల్లని ప్రజలు గనుక నేను మీతో కూడా రాను; త్రోవలో మిమ్మును సంహరించెదనేమో అని మోషేతో చెప్పెను. [4]ప్రజలు ఆ దుర్వార్తను విని దుఃఖించిరి; ఎవడును ఆభరణములను ధరించుకొనలేదు. [5]కాగా యెహోవా మోషేతో ఇట్లనెను - నీవు ఇశ్రాయేలీయులతో - మీరు లోబడనొల్లని ప్రజలు; ఒక క్షణమాత్రము నేను మీ నడుమకు వచ్చితినా, మిమ్మును నిర్మూలము చేసెదను గనుక మిమ్మును ఏమి చేయవలెనో అది నాకు తెలియునట్లు మీ ఆభరణములను మీ మీదనుండి తీసివేయుడి అని చెప్పుమనెను. [6]కాబట్టి ఇశ్రాయేలీయులు హోరేబు కొండ యొద్ద తమ ఆభరణములను తీసివేసిరి.**

**వచనములు 1, 2.** యెహోవా ఇశ్రాయేలును శిక్షించిన తెగులు తరువాత, ఆయన **ఐగుప్తు** నుండి విడిపించిన **ప్రజలను** వాగ్దాన భూమికి **మోషే** నడిపించవలసినదిగా ఆయన యొక్క నిర్దేశాలను ఆయన వారికీ జ్ఞాపకము చేసెను. దేవుడు **ఒక దేవదూత** నాయకత్వాన్ని వారికి హామీ ఇచ్చెను (23:20, 21; 32:34 పైనున్న వ్యాఖ్యలు చూడుడి), అదే విధంగా ఆ దేశము నుండి అన్యప్రజలను తీసివేయుటకు ఉన్న ఆయన సొంత సహాయాన్ని గూర్చి హామీ ఇచ్చెను. ఆ దేశములో నుండి ఇశ్రాయేలీయులు వెళ్లగొట్టవలసిన ఆరు దేశముల యొక్క పేళ్లను ఆయన మరలా పేర్కొనెను (3:8 పైనున్న వ్యాఖ్యలు చూడుడి).

**వచనము 3.** మంచి **పాలు తేనెలు ప్రవహించు దేశమునకు** వెళ్లు ప్రయాణములో, ఆయన వారితో **వెళ్లను**, అని దేవుడు కలవరపెట్టే వార్తను జోడించెను. వారు **లోబడనొల్లని ప్రజలు** మరియు **త్రోవలో** ఆయన [వారిని] **సంహరించదనేమో** అని వారితో కూడా వెళ్లుటకు ఆయన తిరస్కరించెను.

దేవుడు లేకపోవుట అనునది ఇశ్రాయేలు యొక్క మతభ్రష్టతకు ఉన్న మరొక పరిణామం. ఇశ్రాయేలు "లోబడనొల్లని" ప్రజలని - దేవునికి అవిధేయత చూపుటకు నిశ్చయించబడిన మొండి పట్టుదలకలిగిన తిరుగుబాటుదారులైన ప్రజలని వారికివారే కనుపరచుకొనిరి (32:9 పైనున్న వ్యాఖ్యలు చూడుడి). ఒక విధంగా, దేవుని లేమి అనునది, ఇశ్రాయేలుకు ఒక దీవెన, ఎందుకనగా తిరుగుబాటు చేయు ప్రజల మధ్య పరిశుద్ధ దేవుని సన్నిధి అనునది వారిని కచ్చితంగా ఇబ్బందిలో పెట్టును. స్పష్టముగా, దేవుడు వారిమధ్యలో ఉండినట్లైతే, వారు పాపము చేయును మరియు ఆయన వారిని నాశనం చేయును. R. Alan Cole ప్రకారం, "ఈ తిరస్కారం రక్షణగా ఉన్నది. వారు పాపము చేసినప్పుడు వారు పాపము చేసినప్పుడు YHWH దగ్గరగా ఉన్నట్లైతే, ఆయన ఉగ్రత మరుగునపడి మరియు వారు చనిపోవును."[1]

**వచనము 4.** వారి మధ్యనుండి దేవుని యొక్క ఉపసంహార అంశమును **ప్రజలు** స్పష్టముగా ఒక ఆశీర్వాదమువలె చూడలేదు. విరుద్ధంగా, వారి పశ్చాత్తాపమును సూచించుటకు వారి **ఆభరణములను** తొలగిస్తూ, **వారు దుఃఖించిరి**. ఈ చర్య యొక్క ప్రాముఖ్యత చెవి దిద్దులు బంగారు దూడను తయారుచేయుటలో ఉపయోగించిరి

మరియు వారు కొన్నిసార్లు అన్యమత విగ్రహారాధనతో సంబంధం కలిగియున్నారు అను వాస్తవముతో ఈ చర్య యొక్క ప్రాముఖ్యత అధికమవుతుంది (32:2, 3 పైనున్న వ్యాఖ్యలు చూడుము).

**వచనములు 5, 6.** దేవుని ఆజ్ఞ ద్వారా సంభవించిన ఆభరణముల తొలగింపును వివరించుటకు కథ వెనుకకు వస్తుంది. మోషే ద్వారా, **లోబడనొల్లని** ప్రజలైన మరియు తిరుగుబాటు **ప్రజలైన ఇశ్రాయేలును యెహోవా** నిందించెను మరియు వారి ప్రయాణములో ఆయన వస్తే ఏమి సంభవించి యుండేది అని వారితో మాటలాడెను. అప్పుడు [వారి] **ఆభరణములను** తీసివేయమని ఆయన ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించెను, వాటితో ఆయన ఏమి చేయుటకు నిర్ణయించుకొనెనో అది సూచించలేదు. దేవుడు వాటిని నాశనం చేయాలని నిర్ణయించుకొనెను అను అవకాశమును ఎదుర్కొని, ఇశ్రాయేలీయులు **వారి ఆభరణములను తీసివేసిరి. హోరేబు కొండయొద్ద నుండి**, అనగా అరణ్యములో వారి సంవత్సరములంతా ఆభరణములు ధరించుటకు వారు నిరాకరించిరి.

## దేవుడు తననుతాను ప్రత్యక్షపరచుకొనును అనుటకు హామీ (33:7-23)

### ముందుగా దేవుడు తననుతాను ఎలా ప్రత్యక్షపరచుకొనెను (33:7-11)

**[7]అంతట మోషే గుడారమును తీసి పాళెము వెలుపలకి వెళ్లి పాళెమునకు దూరముగా దాని వేసి, దానికి ప్రత్యక్షపు గుడారమను పేరు పెట్టెను. యెహోవాను వెదకిన ప్రతివాడును పాళెమునకు వెలుపలనున్న ఆ ప్రత్యక్షపు గుడారమునకు వెళ్లుచు వచ్చెను. [8]మోషే ఆ గుడారమునకు వెళ్లినప్పుడు ప్రజలందరును లేచి, ప్రతివాడు తన గుడారపు ద్వారమందు నిలిచి, అతడు ఆ గుడారము లోనికి పోవువరకు అతని వెనుకతట్టు నిదానించి చూచుచుండెను. [9]మోషే ఆ గుడారములోనికి పోయినప్పుడు మేఘస్తంభము దిగి ఆ గుడారపు ద్వారమందు నిలువగా యెహోవా మోషేతో మాటలాడుచుండెను. [10]ప్రజలందరు ఆ మేఘస్తంభము ఆ గుడారపు ద్వారమున నిలుచుట చూచి, లేచి ప్రతివాడును తన తన గుడారపు ద్వారమందు నమస్కారము చేయుచుండిరి. [11]మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడు నట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను. తరువాత అతడు పాళెములోనికి తిరిగి వచ్చుచుండెను. అతని పరిచారకుడును నూను కుమారుడునైన యెహోషువ అను యౌవనస్థుడు గుడారములోనుండి వెలుపలికి రాలేదు.**

**వచనము 7.** ఎక్కడ మరియు ఎలా **మోషే యెహోవాతో** మాటలాడవలెను అనుదాని గూర్చిన సమాచారం ఈ విభాగం ఇస్తుంది. **పాళెము వెలుపల** - వాస్తవానికి, **పాళెమునకు దూరముగా దాని వేసి**, అతడు ఏర్పరచిన **ప్రత్యక్ష గుడారములో** దేవుని యొద్దనుండి అతడు దర్శనములను పొందుకోగలడు. దేవుని యొక్క చిత్తమును తెలుసుకొనుగోరువారు **పాళెము వెలుపలకు** పోయి ఈ గుడారములో తెలుసుకొనవలెను.

ఈ సందర్భములో "ప్రత్యక్ష గుడారము" - పుస్తకంలో మరెక్కడా ఆ గుర్తింపుతో తరచుగా మందిరము సూచింపబడినప్పటికీ తరువాత నిర్మించబడిన మందిరముతో అయోమయము చెందకూడదు (27:21; 28:43; 29:4; 30:16; 31:7; 35:21; 39:32; 40:2). మోషేనే ఈ గుడారము వేసెను, కానీ మందిరము చాలా పెద్దది, ఒక వ్యక్తి గుడారమును తీసుకువెళ్లి, ఏర్పరచగలడు. అదనముగా, మందిరమును కదిలించుటకు మరియు ఏర్పరచుటకు లేవీయులకు ప్రత్యేక బాధ్యత కలదు. ఈ గుడారము "పాళెము వెలుపల" ఏర్పరచబడియుండగా, మందిరము పాళెము యొక్క మధ్యలో ఏర్పరచబడినది (సంఖ్యా. 2:1, 2). మరియు, ఈ గుడారము యొక్క ఉద్దేశమునకు మందిరము యొక్క ఉద్దేశమునకు తేడా ఉన్నట్లు కనబడుతుంది. ఈ గుడారములో యెహోవా మోషెను కాలానుగుణంగా కలుసుకొనెను, అయితే మందిరం శాశ్వత నివాస స్థలంగా మారినది. ఈ గుడారము ఒక ప్రత్యక్షతా స్థలముగా పనిచేసింది, అయితే మందిరము ప్రధానంగా బలులకు మరియు ఆరాధనా స్థలముగా పనిచేసింది.

**వచనము 8.** అతడు దేవునిని కలుసుకొనుటకు **గుడారపు బయటకు వెళ్లినప్పుడు** ఇశ్రాయేలీయులు **మోషేకు** ప్రత్యేక గౌరవమును ఇచ్చిరి. పాళెములో, **ప్రజలందరు లేచి మరియు నిలిచి** మరియు **అతడు ఆ గుడారములోనికి పోవువరకు** అతని వెనుకతట్టు నిదానించి **చూచుచుండెను.** ఈ విధంగా, వారు దైవిక ఎదుర్కోలు వారి గౌరవాన్ని మరియు భయాన్ని ప్రదర్శించిరి.

**వచనములు 9, 10.** అక్కడ, **మేఘ స్తంభముగా యెహోవా** క్రిందకు దిగివచ్చి మరియు ఆయన వాక్కును **మోషేతో** మాటలాడెను. నిర్గమకాండములో ముందు, "మేఘ స్తంభము" అరణ్యమంతా ఇష్రయేలీయులను నడిపించి మరియు ఐగుప్తు సైన్యము నుండి వారిని కాపాడెను (13:21, 22; 14:19). ఈ సందర్భములో, ఆయన ప్రజల యొక్క నాయకునికి ఉన్న దేవుని దర్శనమును అది ప్రదర్శించినది. **స్తంభముగా** దేవుడు దిగిరాగా, ప్రతీ మనుష్యుడు తన తన [సొంత] **గుడారపు ద్వారమందు** నిలిచి **ప్రజలు** చూచి మరియు **నమస్కారము** [చేసిరి].

**వచనము 11.** ఆ దినములలో **యెహోవా మోషేతో ముఖాముఖిగా** మాటలడెను. మిగతా ఇశ్రాయేలీయులకు విరుద్ధముగా, మోషే దేవునితో పంచుకొనిన దగ్గరి సంభాషణను ఈ వివరణ వర్ణిస్తుంది. సీనాయి కొండ మీద యెహోవా ఇశ్రాయేలీయులతో "ముఖాముఖిగా" మాటలాడెను, కానీ బదులుగా దేవుడు తన ద్వారా మాటలాడవలసిందిగా వారి మోషెను అడుక్కొనిరి (ద్వితీ. 5:4, 23-27). దేవుడు మోషేతో పంచుకొనిన ప్రత్యక్ష ప్రసారం కళలు మరియు దర్శనముల ద్వారా ఆయన ఇతర ప్రవక్తలకిచ్చిన ప్రత్యక్షతతో విరుద్ధంగా ఉన్నది: "'నా సేవకుడైన మోషే అట్టివాడుకాడు. అతడు నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు. నేను గూఢాభావములతో కాద, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును; అతడు యెహోవా స్వరూపమును నిదానించి చూచును'" (సంఖ్యా. 12:7, 8; ద్వితీ. 34:10 చూడండి).

**మనుష్యుడు తన స్నేహితునితో మాట్లాడినట్లు** అను వాక్యము మోషేకు దేవునికి మధ్యనున్న సన్నిహిత సంబంధాన్ని వర్ణిస్తుంది. హనోకు, నోవాహు వంటి ఇతర విశ్వాస వీరులు "దేవునితో నడిచిరి" అని వివరించబడింది (ఆది. 5:22, 24; 6:9). అంతేకాక,

అబ్రాహాము “దేవుని యొక్క స్నేహితునిగా” పిలువబడెను (యాకోబు 2:23; 2 దిన. 20:7; యెషయా. 41:8 చూడండి).

**మోషే** లేనప్పుడు **యెహోషువ** గుడారము యొక్క బాధ్యతను తీసుకొనెను. మోషే లేనప్పుడు “యెహోవా ముందు ఒక మధ్యవర్తిగా పనిచేసెను” అని గుడారములో యెహోషువ యొక్క ఉనికిని అర్థంచేసుకోకూడదు, కానీ బదులుగా, “గుడారములో అతని యొక్క పాత్ర బహుశా ఒక కాపలాదారుడు”[2] అని John I. Durham గుర్తించెను. మోషే యొక్క **సేవకునిగా** మరియు ఒక **యౌవనస్తునిగా** యెహోషువ వివరించబడెను (17:9-14; 24:13; 32:17 చూడండి).

33:7-11లో ఉన్న “సమావేశ గుడారము”ను గూర్చిన వృత్తాంతము చుట్టుపక్కల ఉన్న సందర్భాముతో ఎలా సంబంధించవచ్చు? రెండు కనీస సాధ్యతలు కలవు. ఒక సాధ్యత ఏమనగా ఆ వాక్యభాగము ప్రాముఖ్యమైనది కాదు.[3] వాక్యభాగము నిరంతర ప్రాతిపదికన జరిగే ఏదో ఒకదాని యొక్క నమోదు కావచ్చు, కానీ 33:1-6లో కేవలం గుర్తుచేస్తున్న సందర్భాల తరువాత వెంటనే కాకపోవచ్చు. అలాగైతే, అరణ్యములో ఆయన చిత్తమును ఇశ్రాయేలుకు యెహోవా ఎలా తెలియజేసెను అను కథకు ఈ వివరణ అంతరాయం కలిగించింది. ముందు వచనాలలో, ఇశ్రాయేలు నుండి ఆయన సన్నిధిని తీసివేయుదునని దేవుడు భయపెట్టినప్పటికీ, ఆ ముప్పు ఎప్పటికీ జరగలేదు. తరువాత దినాలలో మరియు నెలలో, దేవుడు సమావేశ గుడారములో ఉండెను. మోషే ఆయనను అక్కడ కలుసుకొనెను, మరియు ప్రజలు గుడారంపై మేఘాన్ని చూచుట ద్వారా దేవుని సన్నిధిని గమనించే హక్కును కలిగియున్నారు. ఈ మరియు తరువాత రచనా పరచ్ఛేదము యొక్క నేపథ్యం ఏమనగా ఆయన ప్రజలతో ఉన్న దేవుని సన్నిధి.

ఈ వాక్యభాగము యొక్క వ్యాఖ్యానం సరైనదైతే, బంగారు దూడ సందర్భము తరువాత అనేక నెలలు, గుడారము పూర్తయ్యేవరకు[4] ఈ “సమావేశ గుడారము” ఇశ్రాయేలు (ప్రత్యేకంగా మోషే) దేవునిని కలుసుకునే స్థలముగా చూచుటకు బహుశా ఉత్తమమైనది. ఈ తాత్కాలిక గుడారము పనిచేసిన కార్యాలను తరువాత గుడారము అధిష్టించింది.

ఈ ఘటన ఆ సందర్భముతో సంబంధము కలిగియుండుటకు ఉన్న మరొక మార్గమేమనగా, మోషే “పాళెము వెలుపల” “తన” గుడారమును ఏర్పాటు చేసెను ఎందుకనగా పాళెము ప్రజల పాపముచే కలుషితమైనదిగా ఉన్నది. పాళెము వెలుపల మోషే ఏర్పరచినది తన సొంత గుడారమని సూచిస్తూ, సెప్టుజేంట్, “ఒక” గుడారము అని సూచించుటకు బదులు “తన” అని చెప్పుచున్నది.

ఇశ్రాయేలీయుల పాపము కారణముగా, దేవుడు ఆయన సన్నిధిని పాళెములో నుండి తీసివేసెను. ఆ సందర్భంలో, “సమావేశ గుడారము” ఏర్పరచుట అనునది ప్రజల అపరాధం ఉన్నప్పటికీ దేవునితో ఉన్న సంబంధమును కొనసాగించుటకు ఉన్న మోషే యొక్క జ్ఞానము కలిగిన మరియు నీతి కలిగిన యుక్తి. Gispen ఇలా వివరించెను,

> ఈ సందర్భంలో యెహోవా సహవాసమును కలిగియున్నది ఒక్క మోషేతో మాత్రమే. ఈ గుడారము ద్వారా, యెహోవా ఆయన యొక్క నిర్ణయంలోకి తిరిగి వెళ్లాలని, మరియు తనతో మరియు తన ద్వారా ఆయన ప్రజలతో కలుసుకొనుట

> కొనసాగించాలని మోషే ప్రయత్నించాలనుకొనెను. ఇది మధ్యవర్తి యొక్క చొరవకలిగిన యోగ్యత! అలా ఈ గుడారము, యెహోవా మరియు ఆయన ప్రజలకు మధ్యనున్న విభజనను గుర్తిస్తూ . . . ప్రజల యొక్క దుఃఖమును ఆధారముగా చేసుకొనియున్న, ఒక కనిపిస్తున్న ప్రార్ధన (వచనములు 4, 6). గుడారమును తనకొరకు మాత్రమే వేసుకొనుట మరియు పాళెము వెలుపల అనునవి యెహోవా చెప్పినది ఏదో అది మోషే గుర్తించుటకు ఉన్న రెండు రుజువులు (వచనములు 1-3, 5): యెహోవాకు మరియు ఇశ్రాయేలునకు మధ్యనున్న విషయం ఇంకా ఇశ్రాయేలుకు అనుకూలంగా స్థిరపడలేదు.[5]

ఈ వివరణ సరైనదైతే, అప్పుడు ముగింపు మరియు గుడార నిర్మాణపు ఏర్పాటు కాలుష్యం యొక్క ముగింపును సూచిస్తుంది. గుడారముపై దిగివచ్చిన దేవుని యొక్క మహిమ (40:34, 35) దేవుడు ఇంకొకసారి ప్రజలతో ఉండునని; ఆయనను కలుసుకొనుటకు "పాళెము వెలుపలకు" వారు ఇక వెళ్లనవసరంలేదని ప్రకటిస్తుంది.

## దేవుడు తననుతాను ఎలా ప్రత్యక్షపరచుకొనును (33:12-23)

**[12]మోషే యెహోవాతో ఇట్లనెను - చూడుము - ఈ ప్రజలను తోడుకొని పొమ్మని నీవు నాతో చెప్పుచున్నావు గాని నాతో ఎవరిని పంపెదవో అది నాకు తెలుపలేదు. నీవు - నేను నీ పేరునుబట్టి నిన్ను ఎరిగియున్నాననియు, నా కటాక్షము నీకు కలిగినదనియు చెప్పితివి కదా. [13]కాబట్టి నీ కటాక్షము నా యెడల కలిగిన యెడల నీ కటాక్షము నా యెడల కలుగునట్లుగా దయచేసి నీ మార్గమును నాకు తెలుపుము. అప్పుడు నేను నిన్ను తెలిసికొందును; చిత్తగించుము, ఈ జనము నీ ప్రజలేగదా అనెను. [14]అందుకు ఆయన - నా సన్నిధి నీకు తోడుగా వచ్చును, నేను నీకు విశ్రాంతి కలుగజేసెదననగా [15]మోషే - నీ సన్నిధి రానియెడల ఇక్కడనుండి మమ్మును తోడుకొనిపోకుము. [16]నాయెడలను నీ ప్రజలయెడలను నీకు కటాక్షము కలిగినదని దేనివలన తెలియబడును? నీవు నాతో వచ్చుట వలననే గదా? అట్లు మేము, అనగా నేనును నీ ప్రజలును భూమిమీదనున్న సమస్త ప్రజలలోనుండి ప్రత్యేకింపబడుదుమని ఆయనతో చెప్పెను. [17]కాగా యెహోవా - నీవు చెప్పిన మాటచొప్పున చేసెదను; నీమీద నాకు కటాక్షము కలిగినది, నీ పేరునుబట్టి నిన్ను ఎరుగుదునని మోషేతో చెప్పగా [18]అతడు - దయచేసి నీ మహిమను నాకు చూపుమనగా [19]ఆయన - నా మంచితనమంతయు నీ యెదుట కనుపరచెదను; యెహోవా అను నామమును నీ యెదుట ప్రకటించెదను. నేను కరుణించువాని కరుణించెదను, ఎవనియందు కనికరపడదనో వానియందు కనికరపడెదననెను. [20]మరియు ఆయన - నీవు నా ముఖమును చూడజాలవు; ఏ నరుడును నన్ను చూచి బ్రదుకడనెను. [21]మరియు యెహోవా - ఇదిగో నా సమీపమున ఒక స్థలమున్నది, నీవు ఆ బండమీద నిలువవలెను. [22]నా మహిమ నిన్ను దాటి వెళ్లుచుండగా ఆ బండసందులో నిన్ను ఉంచి, నిన్ను దాటి వెళ్లువరకు నా చేతితో నిన్ను కప్పెదను; [23]నేను నా చెయ్యి తీసినతరువాత నా వెనుక పార్శ్వమును చూచెదవు కాని నా ముఖము నీకు కనబడదని మోషేతో చెప్పెను.**

ఆభరణములు మరియు సమావేశ గుడారము యొక్క చర్చ తరువాత, కథ మళ్లీ ప్రారంభమవుతుంది. 3వ వచనంలో విడిచిపెట్టిన కథను మోషేకు మరియు యెహోవాకు మధ్య నున్న పొడిగించిన చర్చతో 12వ వచనం కొనసాగుతుంది. మోషే మూడుసార్లు మాటలడెను (33:12, 13, 15, 16, 18), మరియు యెహోవా మూడుసార్లు జవాబిచ్చెను (33:14, 17, 19-23). అధ్యాయము యొక్క ప్రారంభంలో ఉన్న యెహోవా యొక్క మాటలు లెక్కిస్తే (33:1-3), అప్పుడు యెహోవా నాలుగుసార్లు మాటలడెను, సంభాషణ ప్రారంభించెను మరియు ఉపసంహరించెను.

**వచనములు 12, 13.** యెహోవా మోషేతో ఇట్లనెను, "నీవును నీఉ ఐగుప్తుదేశమునుండి తోడుకొనివచ్చిన ప్రజలను బయలుదేరి, నేను అబ్రాహాముతోను, ఇస్సాకుతోను, యాకోబుతోను ప్రమాణముచేసి . . . లేచిపొండి" (33:1). ఈ సందర్భంలో, అనేక అభ్యర్థనలు చేయుట ద్వారా మోషే స్పందించెను.

మొదటిగా, **మోషే** ప్రజలను నడిపిస్తుండగా ఎవరైనా అతనితో పాటు ఉండవలెనని సూత్రప్రాయంగా అభ్యర్థన చేసెను. అతని అభ్యర్థన ఒక ఫిర్యాదువలె నున్నది. **ఈ ప్రజలను తోడుకొనిపొమ్మని నీవు నాతో చెప్పుచున్నావు గాని నాతో ఎవరిని పంపెదవో అది నాకు తెలుపలేదు**, అని అతడు దేవునితో చెప్పెను. ఆయన సన్నిధిని ఆయన ప్రజల యొద్దనుండి తీసివేయకుము అను అభ్యర్థన బహుశా ఇక్కడ సూచింపబడింది.

రెండవదిగా, మోషే దేవునిని గూర్చిన అతి సమీప జ్ఞానము కొరకు అడిగెను. ఆయన దేవుని మాటలను ఉపయోగించెను **నేను నీ పేరునుబట్టి నిన్ను ఎరిగియున్నాననియు, నా కటాక్షము నీకు కలిగినదనియు చెప్పితివి కదా. అప్పుడు నీ మార్గమును నాకు తెలుపుము. అప్పుడు నేను నిన్ను తెలిసికొందును**, అని అభ్యర్థించెను. "నీవు నా గురించి అలా అనుభూతి పొందితే, మరింత పూర్తిగా నిన్ను నీవు ప్రత్యక్షపరచుకొనవలెను," అని మోషే నిజానికి చెప్పెను. దాని ఫలితముగా, అతడు దేవునిని మరింత సంతోషపరచునని, అతడు నిరీక్షించెను.

మూడవ అభ్యర్థన మోషే మాటల్లో సూచింపబడవచ్చును: **చిత్తగించుము, ఈ జనులు నీ ప్రజలేగదా అనెను.** వారు వాగ్దానభూమిలోకి ఉన్న ప్రయాణంలో ఆయన ముప్పు ఇశ్రాయేలీయుల మధ్యలో ఉండకుండా పునరాలోచన చేసుకొనమని మోషే దేవుని అడిగియుండవచ్చు. మోషే రెండు కారణములను పరోక్షంగా సూచించెను: (1) దేవుడు లేకుండా, ఇశ్రాయేలు విచారకరంగా ఉంటుందని, మరియు (2) ఇశ్రాయేలీయులు దేవుని ప్రజలు కాబట్టి, వారు నశించుట ఆయన చూడాలనుకోలేదు.

**వచనము 14.** దేవుని స్పందన చిన్నదిగాను మరియు సూటిగాను ఉన్నది: **నా సన్నిధి నీకు తోడుగా వచ్చును, నేను నీకు విశ్రాంతి కలుగజేసెదననగా!** మరియొక విధంగా, ఆయన సన్నిధిని ఉపసంహరించుకోవాలని దేవుడు ముప్పును రద్దు చేయుచున్నాడు (33:3). ఐగుప్తునుండి వారిని విడిపించినప్పటినుండి ఆయన వారితో ఉన్నట్లు యెహోవా ఇశ్రాయేలుతో ఉండును. అంతేకాక, వారు ఎక్కడికి వెళుతున్నారో ఆ దేశమునకు ఆయన వారిని రప్పించును మరియు అక్కడ వారికీ "విశ్రాంతి" కలుగజేయును. ఈ పదము వారి యొక్క శత్రువుల నుండి భద్రతను మరియు

భూమిలో వారసత్వమును సూచిస్తుంది (ద్వితీ. 12:10; 25:19; యెహో. 11:23; 21:44).

**వచనము 15.** మోషే దేవుని ప్రకటనను ధృవీకరించెను. యెహోవా **సన్నిధి** లేకుండా, ఇశ్రాయేలీయులు ఎక్కడ ఉన్నారో అలాగే ఉండిపోయేవారు - లేదా ఐగుప్తులోనే ఉందిపోయేవారు. దేవుని యొక్క నిర్దేశం, జ్ఞానం, కాపుదల, లేకుండా ఇశ్రాయేలు విజవంతం కాలేదు (కీర్తనలు 124 చూడండి).

**వచనము 16.** అయితే, మోషే మరో అవసరాన్ని గ్రహించాడు: దేవుని సన్నిధి యొక్క రుజువు. ఆయన **వారితో వెళ్లుట** ద్వారా మాత్రమే అతడు మరియు ప్రజలు ఇంకను దేవుని **కనికరమును** పొందుతున్నారు అని ఇతరులు తెలుసుకొందురని అతడు వివరించెను. **భూమిమీదనున్న సమస్త ప్రజలలో నుండి** ఇశ్రాయేలీయులను ఆయన సన్నిధి, వాస్తవముగా, ప్రత్యేకపరచును. ఈ అద్భుతమైన ప్రకటన ధర్మశాస్త్రం క్రింద ఇశ్రాయేలు యొక్క ప్రత్యేక హోదాను నిర్ధారిస్తుంది. దేవుని దృష్టిలో తన మరియు ఇశ్రాయేలు యొక్క ప్రత్యేక స్థానాన్ని దేవుడు అతనికి హామీ ఇవ్వాలని మాత్రమే మోషే కోరుకోలేదు కానీ, ఆ స్థితికి తిరస్కరించలేని సాక్ష్యాన్ని దయచేయమని కూడా కోరెను.

**వచనము 17.** [ఆయన] **దృష్టిలో** మోషే కటాక్షమును పొందెను **మరియు పేరునుబట్టి** [ఆయన] [మోషేను] **ఎరిగిన** కారణంగా ఇశ్రాయేలు యొక్క ప్రత్యేక స్థానమును మరియు మోషేకు రుజువును దయచేయుటకు దేవుడు ఆయన ఇష్టతను సూచించెను. NASB ప్రకారము, ఈ వచనము క్రొత్త రచనా పరిచ్ఛేదముతో మొదలవుతుంది. అయితే, 17వ వచనంలో ఉన్న ఆలోచన 16వ వచనములో చెప్పిన దానికి సమీపంగా అనుసరిస్తుంది అయితే ఇతర అనువాదాలు (REB; NAB; NJB) 17వ వచనముతో రచనా పరిచ్ఛేదమును ముగించును. ప్రతీ క్రొత్త ప్రసంగీకునితో క్రొత్త రచనా పరచ్ఛేదము ప్రారంభించుట ద్వారా NIV బహుశా ఉత్తమ సంభాషణా రూపాన్ని సూచిస్తుంది.

**వచనము 18.** ఈ విభాగంలోని సంభాషణ ఒక ప్రసంగీకుని నుండి ఇంకొకరికి త్వరగా మారిపోతుంది, ప్రతీ ప్రసంగం ముందు చెప్పబడిన దానిమీద నిర్మించబడియుంది. ఈ వచనంలో సన్నివేశం ఒక ముగింపుకు వస్తుంది, అక్కడ మోషే రుజువుగా అతడు ఏమి కావాలనుకుంటున్నాడో **మోషే** పేర్కొనెను: **నీ మహిమను నాకు చూపుము!** మోషే దేవుని మహిమను చూడగలిగితే, అతడు దేవుని గూర్చి మరింత సన్నిహిత జ్ఞానమును కలిగియుంటాడు. ఇశ్రాయేలు జీవించులాగున మరియు దేవుని యొక్క దృష్టిలో తన (మరియు ఇశ్రాయేలు) యొక్క ప్రత్యేక స్థానమును ఇతరులు తెలుసుకొనులాగున, దేవుడు అతనితో కూడా వెళ్లులాగున ఆయనకు హామీ ఉంటుంది. ఈ అభ్యర్థన ఊహల మీద ఆధారపడియున్నది.

**వచనము 19.** మోషే అడిగినది చేయుటకు దేవుడు దయతో ఒప్పుకొనెను. **ఆయన** [తన] **మంచితనమంతయు** మోషే **ముందు కనికరపడుదునని** యెహోవా చెప్పెను. **యెహోవా అను నామమును** మోషే **యెదుట ప్రకటించెదను** అని ఆయన జోడించెను. "యెహోవా అను నామమును ప్రకటించుట" అనునది కేవలం ఆయన పేరును ఉచ్చరించుట కాదు, కానీ ఆయన వ్యక్తిత్వమును వర్ణించుట; ఆయన పేరు యొక్క

ప్రత్యక్షత అనునది ఆయన స్వభావము యొక్క ప్రత్యక్షత. పాతనిబంధనలో, ఒక వ్యక్తి యొక్క "పేరు" వ్యక్తికి పర్యాయపదంగా ఉండును. అందువలన, "యెహోవా యొక్క పేరు" "యెహోవాతో" సమానము.

తరువాత, ఆయన పేరు యొక్క అర్థము ఏమి ప్రకటిస్తుంది అనుదాని గూర్చి మోషే ప్రత్యేక ప్రదర్శన ఇవ్వబడినాడు: అతడు ఎవరిమీద కనికరపడుటకు నిర్ణయించుకొనునో వారందరి మీద యెహోవా **కనికరించునని** మరియు **కరుణ చూపును** అను ప్రకటనను కూడా అది కలిగియుంది (రోమా. 9:15 చూడండి). 34:6, 7లో యెహోవా ఆయనను మోషేకు ప్రత్యక్షపరచుకొనినప్పుడు, మరింత పూర్తిగా ఆయన స్వభావమును ఆయన ప్రకటించుకొనెను, ప్రత్యేకంగా ఆయన "కనికరం కలిగినవాడని" మరియు "కరుణ చూపువాడని" ప్రకటించుకొనెను.

**వచనము 20.** అతని కొరకు దేవుని మనసులో ఉన్న ఒక ఆశ్చర్యమైన దర్శనమును మోషే పొందుకునే పద్ధతిలో ఒక అడ్డంకి మిగిలినది. నీవు **నా ముఖమును చూడజాలవు; ఏ నరుడును నన్ను చూచి బ్రదుకడు!** అని దేవుడు చెప్పెను. ఈ ప్రకటనకు మరియు 11వ వచనమునకు మధ్య ఏ విరుద్ధము లేదు, అక్కడ వాక్యభాగము ఇలా చెప్పుచున్నది: "మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడినట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను." దేవుడు మోషేతో అందరికన్నా మరింత స్వేచ్ఛగా మాటలడెను అనునది 11వ వచనము యొక్క అర్థము; ఆయన ఉన్నదాని వలె మోషే వాస్తవముగా దేవుని "చూచెను" అనునది అది సూచించుటలేదు. ఆసక్తికరంగా, దేవుని చూచెను అని చెప్పుకొనుచున్న ప్రజలు దేవునికి సంబంధించిన ఏదో ఒకదాన్ని మాత్రమే చూచిరి: మోషే ఆయన వెనుక పర్శ్వమును చూచెను కానీ ముఖమును కాదు (33:23); ఇశ్రాయేలీయుల పెద్దలు ఆయన పదముల క్రిందనున్న నిగనిగలాడు నీలమయమైన వస్తువువంటిదియు ఆకాశమండలపు తేజమువంటిదానిని చూసిరి (24:10); "ఆయన చొక్కాయి అంచులు దేవాలయమును నింపుట" యెషయా చూచెను (యెషయా 6:1).

**వచనములు 21-23.** ఏ నరుడు ఆయనను చూసి బ్రతుకలేనంత పరిశుద్ధుడైన దేవుడైతే, మోషే అడిగినది ఆయన ఎలా చేయును? **యెహోవా** పరిష్కారమును దయచేసెను: ఆయన మోషెను **బండసందులో** [లేదా తెరువబడిన దగ్గర] ఉంచును మరియు ఆయన **వెళ్లుచుండగా** తనని ఆయన **చేతులతో కప్పును.** మోషే ఆయన **ముఖము** కాకుండా **వెనుక పార్శ్వము** చూచులాగున, ఆయన వెళ్లిపోయిన తరువాత అప్పుడు దేవుడు [ఆయన] **చేతిని తీసివేయును.** "వేర్వేరు చిత్రములు కలిగిన భాషలలో, వాక్యభాగము ఇలా చెప్పుచున్నది, దేవుడు ఎక్కడ నుండి వెళ్లునో అది మాత్రమే మనుష్యుడు చూడగలడు (వచనములు 22, 23) కాబట్టి ఆయన పురాతన చేతల ద్వారా మరియు కార్యాల ద్వారా ఆయనను తెలుసుకొనుము"[6] అని Cole వ్రాసెను.

స్పష్టముగా, దేవుడు మనుష్య రూపంలో ఉన్న వాక్కులను మాట్లాడుతున్నాడు. మానవ రూపంలో ఉన్న ఏ మనుష్యుడు కూడా తన చేతితో మోషేను కప్పి అదే సమయములో ఆయన ముందు వెళ్లలేడు. అయినప్పటికీ, ఆదాము మరియు హవ్వ

ఆయనను చూసినప్పటి నుండి ఒకవేళ ఎవరూ చూడనంత సమీపంగా, వ్యక్తిగత పద్ధతిలో, దేవునిని చూచుటకు మోషేకు యోగ్యత కలిగినది. దేవుడు అతనికి ప్రత్యక్షమైన తరువాత మరియు నిబంధనను పునఃస్థాపించిన తరువాత యెహోవాతో ఉన్న మోషే యొక్క సమీప అనుబంధం మోషే యొక్క బాహ్య రూపమును మార్చివేసింది: “ఆయన అతనితో మాటలాడుచున్న కారణముగా తన ముఖచర్మము ప్రకాశించెను” (34:29).

## అన్వయము

### దేవుడు లేకపోవుట మరియు ఇశ్రాయేలు యొక్క చింత (అధ్యా. 33)

నిర్గమకాండము 33 అనిశ్చయమైన కథను చెప్పుచున్నది. ఒక విగ్రహమును తయారుచేసికొని దానిని ఆరాధించుట వలన ఇశ్రాయేలు పాపము చేసినది. ప్రజలను నాశనము చేయుటను గూర్చి దేవుడు మనసు మార్చుకొనెను, కానీ ఆయన వారిని శిక్షించెను (అధ్యా. 32). ఇశ్రాయేలు యొక్క భవిష్యత్తు అస్పష్టముగా మిగిలిపోయినది. వారి అంతము మూడు ప్రశ్నలకు ఉన్న జవాబుల మీద ఆధారపడియున్నది.

*ఇశ్రాయేలు ఇంకను వాగ్దాన భూమిలో ప్రవేశించుటకు అనుమతించబడునా?* దేవుడు ఇశ్రాయేలును విడిపించవలెనని ప్రణాళికలు వేసిన సమయము నుండి, పితరులకు ఆయన వాగ్దానం చేసిన భూమిలోకి వారిని తీసుకురావలెనని ఆయన ఉద్దేశించెను. ఆయన ఐగుప్తు *నుండి* మాత్రమే వారిని విడిపించుటలేదు కానీ, వాగ్దాన భూమి*కి* ఆయన వారిని నడిపించుచున్నాడు. వారి పాపము ద్వారా, ఇశ్రాయేలీయులు, నిబంధనను ఉల్లంఘించి మరియు కనానుకు ఉన్న వారి హక్కును పోగొట్టుకొనిరి. దేవుడు ఆ జనాంగమును క్షమించి మరియు వాగ్దాన భూమిలో ప్రవేశించుటకు వారిని అనుమతించునా?

వారు తిరుగుబాటు చేసినప్పటికీ, ఇశ్రాయేలీయులు భూమిలో ప్రవేశించుటకు నేను ఇంకను అనుమతించెదను అని దేవుడు మోషేతో చెప్పెను (33:1-3). వారి ముందు వెళ్లుటకు “ఒక దూతను” పంపెదను, మరియు ఆయన ఆ దేశ నివాసులను వెళ్లగొట్టును.

*త్రోవలో దేవుడు ఇశ్రాయేలుతో ఉండునా?* ఇశ్రాయేలును వాగ్దాన భూమిలోకి తీసుకువచ్చెదను అని వాగ్దానం చేసిన సమయములోనే, ఆయన వారి మధ్యలో ఉండనని కూడా ఆయన చెప్పెను (33:3). ఒక విధంగా, ఆయన లేకపోవుట అనునది, వారి మంచి కొరకే: “. . . నేను మీతో కూడా రాను; త్రోవలో మిమ్మును సంహరించెదనేమో.” వారి పాపము కారణముగా, దేవుడు వారి మధ్యలో ఉంటే, వారిని నశింపజేయుటకు ఆయన పూనుకొనును. అందువలన, వారి క్షేమము కొరకు, “[వారి] మధ్యలో ఉండుట” ఆయన కొనసాగించడు.

ఇవి ఇశ్రాయేలీయులకు హెచ్చరింపు వాక్కులు: వారు “దుఃఖించిరి మరియు ఎవడును ఆభరణములను దరించలేదు” (33:4). తనతో మరియు ప్రజలతో ఉండుమని

మోషే దేవునిని వేడుకొనెను. దేవుడు తనతో ఎవనిని పంపిస్తాడో ఆయన తెలుసుకోవాలనుకొన్నాడు. దేవుని మార్గాలను తెలుసుకొని దేవుని దృష్టిలో మెప్పుపొందాలనుకొనెను. దేవుని ప్రసన్నత కొరకు మోషే వేచియున్నాడను విషయం ఆయనకు తెలియజేసెను. ఆయన ప్రజలతో ఉండుమని దేవునిని ఆయన (మోషే) వేడుకొనెను (33:12, 13).

నా సన్నిధి ఇశ్రాయేలీయులకు తోడుగా వచ్చునని దేవుడు తెలియజేసెను (33:14). "నీ సన్నిధి రానియెడల ఇక్కడనుండి మమ్మును తోడుకొనిపోకుము" అని మోషే సమాధానమిచ్చెను (33:15). "నీవు మాతో రానియెడల, మేము వెళ్లకపోడమే శ్రేష్టం" అని మోషే చెప్తున్నాడు. మా మొదటి ప్రాధాన్యత దేవునితో ఉండడం మరియు ఆయన మాతో ఉండడం అని మోషే స్పష్టం చేసాడు.

ఇది దేవుని అవసరమును గూర్చిన బలమైన ప్రకటన కాదా? "యేసుతో ఎక్కడికైనా నేను సురక్షితంగా వెళ్లుదును" అని మనం పాడుతాము.[7] ఒకవేళ మోషే నేడు ఉన్నట్లైతే, "దేవుడు *లేకుండా* ఎక్కడికీ, నేను వెళ్లను" అని చెప్పేవాడు. "ఈ యాత్రలో [లేదా ఈ కార్యములో] యేసు నాతో రానియెడల, నేను వెళ్లను" అని చెప్తూ దీనిని మనం అనువర్తించవచ్చు. ఆయన సన్నిధి క్లిష్టమైనది.

*దేవుడు తమతో ఉన్నాడని ఇశ్రాయేలీయులకు ఎలా తెలుస్తుంది?* తమతో ఆయన సన్నిధి వస్తుందన్న ఆయన వాగ్దానమునకు సూచనగా ఆయన మహిమను చూపుమని, మోషే దేవునిని అడిగెను (33:18). మోషే విన్నపముకు దేవుడు అనుకూలంగా ఇలా సమాధానమిచ్చెను, "నేను . . . యెహోవా అను నామమును నీయెదుట ప్రకటించెదను." నా ముఖమును చూడజాలవని ఆయన మోషేతో చెప్పిననూ, ఆయన వెనుక పార్శ్వమును చూచుటకు అనుమతించెను (33:19-23). దేవుడు ఆయన సన్నిధిని మోషేకు కనుపరచెను.

క్రైస్తవులంగా, జీవిత పయనంలో, "దేవుడు మనతో ఉన్నాడని మనం ఎలా తెలుసుకోగలం?" అని ఆశ్చర్యపడతాము. మోషేకు కనబడినట్లు దేవుడు మనకు కనబడడు. అయితే, ఆయన సన్నిధిని గూర్చిన రుజువులు చాలా మనకు ఇస్తాడు. సృష్టించబడిన లోకమును గూర్చి మరియు ప్రార్థనలకు వచ్చు జవాబును గూర్చి అనేకమైన రుజువులు ఉన్నాయి. మన జీవితంలో ఆయన చేయు సహకార కార్యములను గూర్చిన ఆధారాలు మనకు ఉన్నాయి. "నిన్ను ఏమాత్రమును విడువను, ఎన్నడును ఎడబాయను" (హెబ్రీ. 13:5), అను చెప్పు దేవుని వాక్యం బైబిల్ మనకు ఉంది. దేవుడు నిరంతరము నమ్మదగినవాడు (1 కొరింథీ. 10:13), మరియు వాగ్దానములను నెరవేర్చువాడు.

చిన్నప్పటినుండే, తల్లిదండ్రులకు సమీపంగా ఉండుట ఎంత ప్రాముఖ్యమో, మనకు తెలుసు. తల్లి (గదిని) విడిచిపెట్టినప్పుడు, తిరిగి వచ్చేవరకు కొంత "ఎడబాటును" అనుభవిస్తాం. దేవుని పిల్లలంగా, పాపము ద్వారా దేవునికి దూరమైనప్పుడు (యెషయా గ్రంథము 59:1, 2) మనం "ఎడబాటును" అనుభవిస్తాం. ఇది మనకు జరిగితే, దేవునికి మనకు మధ్య దూరమును (ఎడబాటును) తగ్గించుటకు మనం కొన్ని నియమాలు పాటించాలి. లూకా 15లో తప్పిపోయిన కుమారునివలె, మనం ఇంటికి

తిరిగి రావచ్చు మరియు మనలను కలుసుకొనుటకు దేవుడు పరిగెత్తుకొంటు వస్తాడు.

### మానవుని గొప్పదైన కోరిక మరియు గొప్పదైన అవసరం: దేవునిని యెరుగుట మరియు దేవుని చేత గుర్తించబడుట (33:12-17)

దేవునిని తెలుసుకోవాలని మానవులు ఎల్లప్పుడు కోరుకున్నారు, అయితే, అతీంద్రియ లోకంతో సన్నిహితంగా ఉండుటకు ప్రయత్నించువారు నిజమైన అద్వితీయ దేవునిని తిరస్కరిస్తారు. ఈ వాక్యభాగమును దేవునిని తెలుసుకొనుటను గూర్చి ఒత్తి చెప్తుంది. (1) దేవుడు మానవుని ఎరిగియున్నాడు (33:12, 17). (2) మానవుడు దేవునిని తెలుసుకోవలసిన అవసరం ఉంది (33:13). దేవుని మార్గాలు తెలుసని ఒకడు చెప్పగలిగితే, ఆయనకు దేవుడు తెలుసు; ఆయన దేవునిని ఎరిగినప్పుడు, దేవుని దృష్టిలో ఆయన “మెప్పుపొందుతాడు.” (3). మానవుడు ఆయనను తెలుసుకొనునట్లు దేవుడు కనుపరచుకొంటాడు (33:13, 17). (4) ప్రజలు దేవునిని “ఎరిగినప్పుడు,” ఆయనతో వారు సన్నిహిత సంబంధమును కలిగియుంటారు తద్వారా ఆయన వారిని ఎరిగాడని; “ఇతరులలో ప్రత్యేకించబడిన వారిగా” ఆయన ప్రజలుగా ఉన్నారని స్పష్టమౌతుంది (33:16). దేవుని ప్రజలు దేవుణ్ణి ఎరిగినప్పుడు మరియు ఆయన వారిని ఎరిగినప్పుడు, వారు లోకమునున్నవారందరిలో ప్రత్యేకించబడిన వారు.

---

సూచనలు

[1]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 222. [2]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 443. [3]ఈ వచనాలు కుండలీకరణంగా ఉండవచ్చు, “మోషే పదే పదే చేసిన కార్యాలను సూచిస్తాయి.” అయితే, “వచనములు 1-6 తరువాత మోషే చేసిన కార్యాలను సూచిస్తాయని” W. H. Gispen చెప్పాడు. (W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary [Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1982], 305-7.) [4]Walter C. Kaiser, Jr., “Exodus,” in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 483. [5]Gispen, 306. [6]Cole, 225. [7]Jessie Brown Pounds, “Anywhere with Jesus,” *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).